3) జగత్ కర్త, పరమేశ్వరుడు ఈ కారణ ప్రకృతితో జగత్తును సృష్టించి అందులో తన అత్యద్భుత కళాకౌశముతో మానవ శరీరము లను నిర్మించి అందులో జీవాత్మలను ప్రతిష్టిం చెను. ఈ విధముగా మన జీవన జ్యోతిని వెలిగించిన జగత్ పితా పరమేశ్వరుని అస్తి త్వము మరియు మహత్వమును గూర్చి విచారించు కొందాము.

**అన్తి సన్తిన జహాత్యన్తి సంతిం న పశ్యతి ।**
**దేవస్య పశ్య కావ్యం న మామర న జీర్యతి ॥**

-అథర్వ (10-8-32)

ఆ ప్రియతమ ప్రభువే మన ఆత్మకు ఆదారం, మనము అతనిని విడిచి ఉండలేము అతనిని విడిచి ఉండవలెనను కొనినను అతడు మనలను ఒక్క క్షణము కూడా విడిచి పెట్టడు. మనము అతనిని మరిచి పోదామను కొనినను అతడు మనలను ఒక్క క్షణం కూడా మరచి యుండడు. అతడు మనంతట వ్యాపించి యున్నాడు. అతడు మనకు అత్యంత సన్నిహితముగానున్నాడు. అందువ లన అతడు మన కంటికి కనబడడు, ఎట్ల యితె కంటి సుర్మా కంటికి కనబడదో !

ప్రియ బంధువులారా ! అతనిని చూడవ లయు ననుకొనుచున్నారా రండి ! మీరు ఈ సృష్టియొక్క నిర్మాణమును దర్శించండి. ఈ అఖిల విశ్వ బ్రహ్మాండము అతని కావ్యము అనగా అతని గుణకర్మ కళా కౌశలము చూడ టమే, అతనిని చూడటము. అదే అతని సాక్షా త్కారము. కార్యమే కర్తకు సంకేతము. "ఈశా వాస్య మిదం సర్వం' అతడు సంపూర్ణ జడచేత నములో వ్యాపించి యున్నాయడు. అతడు విశ్వములోని అణు-అణువులో రమించుచు న్నాడు, ఎచ్చట లేదు అతని శోభ-కాంతి- సౌందర్యము ? దూరము వెళ్లనవసరము లేదు, కొంచెము మన శరీర రచనపై విచారిం తము. ఎవడు ఈ శరీరముపై చర్మరూప వస్త్ర మును ఆచ్ఛాదించెను, దీని ఆయువును ఎవడు నిర్ధారించెను. దీనిలో జీవనమును ఎవడు ఏర్పాటుచేసెను, దాని కొరకు బల మును ఎవడిచ్చెను. ఈ శరీరములో కార్యనిర్వ హణ కొరకు మనస్సును ఎవడు నిర్ధారణ చేసెను. ఆ మహాకవి కావ్యమును సదీర్ఘముగ విచారించు కొనవలెను. చివరగా "కళ" ఉన్నది కాబట్టి కళాకారుడు ఉండవలెను. బ్రహ్మాండ రచన ఉన్నది కావున రచయిత సునిశ్చితమైయున్నది. వ్యవస్థ ఉన్నచోట వ్యవస్థాపకుడు తప్పక ఉండును.

కొందరి మిత్రుల బావనమేమనగా, విభిన్న రూపములుగల పంచభూత పరమాణువులు పరస్పరము కలిసినపుడు ఈ సృష్టి ఏర్పడును దీనికి నిర్మాత అవసరమేమి లేదని వాదిం తురు.

ఒకానొక తండ్రి కొడుకుల మధ్య ఇటు వంటి విషయము పైననే మతభేదమేర్పడినది. తండ్రి నాస్తికుడు, కొడు ఆస్తికుడు ఒక రోజు గృహము నుండి తండ్రి బయటికి వెళ్లెను, కొడుకు తండ్రి గదిలో ఒక మేజుపై రంగుల డబ్బాను చూచి ఆరంగులతో గది గోడలపై వివిధ రూపముల చక్కని పుష్ప రూపాము లను చిత్రించెను, తండ్రి గదిలోనికి ప్రవే శించి చిత్రములను చూచి ఆశ్చర్యముతో ఈ చిత్రములను ఎవరు వేసినారని కొడుకును ప్రశ్నించెను. కొడుకు ఆ రంగుల డబ్బా వైపు చూచుచు న్నా గారూ ! ఈ టేబుల్ పైన ఉన్న రంగులే సహజముగా వివిధ రూపములో వెళ్ళి ఈ చిత్రములుగా మారినవి అని చెప్పెను. తండ్రి ఆగ్రహముతో నాకేమి పిచ్చి లేదు ఈ రంగులు వాటికవే వెళ్ళి ఈ చిత్రము లుగా ఎట్లు చిత్రింపబడును ? అనెను అప్పుడు కుమారుడు నాన్న గారు మీరు చెప్పు చున్నట్లు పంచభూతముల అణువులు సహజ ముగా వాటికవే కలిసి ప్రపంచము ఏర్పడ లేదా ? అట్లే ఈ రంగులు పరస్పరము కలిసి ఈ చిత్రముగా రూపొందుటలో ఆశ్చర్యమేము న్నది. అని ప్రశ్నించెను తండ్రికి తర్కబోద జ్ఞానము కలిగినది.

4) జడ పదార్థములు సహజముగా వాటి కవి మిశ్రము కావు, ఒక చేతన సత్తా తన బుద్ధి చతురతతో వస్తు నిర్మాణమునకు పదార్థ ములకు తగిన పాలల్లో కలిపి వసుత నిర్మా ణము చేయుదురు. అదే విధముగా ఈ ప్రపంచ సృష్టిని పరమేశ్వరుడు ప్రకృతి పదార్థములతో నిర్మించెను.

కొందరు మిత్రులకు సందేహము కలుగు తుంది, ఈశ్వరుడు ఉన్నట్లయితే మన కండ్లకు కనబడవలె కదా ? కనబడని దానిని నమ్మే దెట్లా ? వినండి, ఇద్దరు మిత్రులు ఉండిరి అందులో ఒకరు నా కంటికి ఏది కనబడు తుందో దానినే నేను నమ్ముతాను, కనబడని వాటిని గూర్చి నాకు నమ్మకము లేదు అను చుండెను. ఒకరోజు ఈ మిత్రునకు కడుపులో నొప్పి వచ్చినది అతడు తన రెండవ మిత్రు నితో మిత్రమా ! నేడు నా కడుపులో చాలా నొప్పిగా నున్నది, నేను పాఠశాలకు వెళ్ళలేను, భరింపరాని నొప్పి వస్తున్నదని బాధతో చెప్పెను రెండవ మిత్రుడు సహజముగా నవ్వుచు మిత్రమా ! నీవు పాఠశాలకు వెళ్లక పోతే వెళ్లకు కాని నాతో అబద్ధము ఎందుకు చెప్పుచున్నావు. నొప్పి ఉంటే ఏమిటి ? అది ఎట్లుంటుంది నాకు కనబడుట లేదుకదా నేను నమ్మేదెట్లా అని అనెను. నాకు భరింపరాని నొప్పి వస్తున్నది, నీకు వేళాకోలముగా నున్నదా ! నేను అనుభవించె నొప్పి నీ కంటికి ఎలా కనబడుతుంది అని చిరాకుగా సమాధా నము చెప్పెను. మిత్రమా ! నీకు ఇప్పుడు అర్థమయ్యే ఉంటుంది. లోకములో కంటికి కనబడని సత్తాత్మక తత్వములు చాలా ఉన్నవని.

మిత్రులారా ! రూపము కండ్లకు సంబంధించిన విషయము. రూపములను మనము కండ్లతోనే చూడగలము, శబ్దము చెవులకు సంబంధించిన విషయము. గంధము వాసన ముక్కుకు సంబంధించిన విషయము, రసము నాలుకకు సంబంధించిన విషయము, స్పర్శ జ్ఞానము చర్మమునకు సంబంధించిన విషయము. ఆయా విషయములు ఆయా ఇంద్రియములు గ్రహించును. ఒక దాని విషయమును మరొక ఇంద్రియము గ్రహింప జాలదు. పరమాత్మ తత్వము ఇంద్రియముల ఈ విషయము కాదు. ఇంద్రియము లేవియు పరమాత్మ తత్వమును గ్రహింప జాలవు. ఇది ఇంద్రియాతీతమైనది, అంతేకాదు మనస్సు-బుద్ధి అను అంతరేంద్రియములు గూడా పరమేశ్వరుని గ్రహింప జాలవు. ఆ పరమాత్మ కేవలము ఆత్మకు విషయము, ఆత్మ మాత్రమే పరమేశ్వరుని గ్రహించి అనుభూతి అనుభవమును పొందగలదు. నిర్మల నిరావరణ-అచంచల ఆత్మ యందు మాత్రమే పరమేశ్వ రుని సుభోదక అనుభవము కలుగును.

ఇచ్చట కొందరు మిత్రులకు మరొక సందేహము కలుగుచున్నది, అదేమనగా, ఈశ్వరుని అస్తిత్వమును అంగీకరించుచున్నాము, కాని అతనికి ఆకారరూపములో కాళ్ళు చేతులు ఇతర అవయవములు ఏవి లేవు గదా ? అతడుఈ ప్రపంచ పదార్థము లను ఎట్లు తయారు చేసినాడు ?

మిత్రులారా ! ఇచ్చట మనము ఒక విషయమును బాగా గుర్తుపెట్టు కొనవలెను. కాళ్లు-చేతులు మరియు ఇతర బాహ్య అవయవములన్నియు మన శరీరమునకు బయటి అవసరముల కొరకే పనికి వచ్చును, కాని శరీరము లోపలి పనులకు ఇవి ఏమి పని చేయవు. మనము ఒక పుస్తకమును ఎత్త వలసినపుడు ఆ చేతిని రెండవ చేతితో ఎత్తెదమా ? మనము మన తలను తిప్పవలె నన్నను, కండ్లు మూయవలెనన్నను, కన్నులు తెరువలెనన్నను, ముక్కుతో వాసన చూడవలె నన్నను, కాళ్లతో నడువ వలెనన్నను, మనస్సుతో సంకల్పము చేసి బుద్ధితో విచా రించి చేయుదుము. ఈ పనులన్నియు చేతులు లేకుండగానే చేయగలము, ఎందుక నగా మన శరీరములో వ్యాపించియున్న ఆత్మ తత్త్వము ఈ అవయవములలో గతిని కలిగిం చును. అది ఇవన్ని అవయవములలో వ్యాపిం చియున్నది. అదే విధముగా పరమపిత పరమేశ్వరుడు సంపూర్ణ సృష్టిలో వ్యాపించి యున్నాడు. కావున అతనికి సృష్టినిర్మాణము కొరకు ఈ బయటి అవయవముల అవసరము లేదు.

"ఈశావాస్య మిదం సర్వం" ఈ వేద మంత్రార్థము "ఈశ్వరుడు సర్వవ్యాపకుడు, సర్వశక్తి మంతుడు, సర్వజ్ఞుడని మరియు నిరాకారుడని ప్రతిపాదించుచున్నది.

మిత్రులారా ! సజ్జనులారా ! ప్రకృతి-జీవాత్మ-పరమాత్మ ఈ మూడు శాశ్వత సత్తా కలిగిన తత్త్వములు ఉన్నావని ఇంతవరకు మనము తెలుసుకొనినాము. ఈ మూడు లేకుండా లోకములో ఏ కార్యము జరుగదు అయితే ఈ మూడింటిలో అంతరమేమున్నది? ఈ మూడు పరస్పరము ఏ విధముగా సంబంధము కలిగి యున్నవి ? వాటి ఉపయోగమేమి తెలిసి కొనవలెయును.

ఈ మూడు కూడా సత్తా కలిగిన సత్ పదార్థములు. ఈ మూడింటిలో ప్రకృతి విశేషమేమనగా, ఇది సత్ పదార్థము, ఇది యెల్ల ప్పుడు ఉండునది. జీవాత్మలో విశేషమేమున్న దనగా ఇది సత్ పదార్థముతో పాటుచిత్ కూడా కలిగి యున్నది. జీవాత్మ సత్+చిత్‌గా నున్నది. ఇందు చైతన్యత - ఇచ్ఛా - ద్వేషం - జ్ఞానము-ప్రయత్నము-సుఖము-దుఃఖము యొక్క అనుభూతి అనుభవ విశేషత కలదు. పరమాత్మలో జీవాత్మ కన్న మరొక విశేషత ఆనందము ఉన్నది. అనగా పరమేశ్వరుడు సత్+చిత్+ఆనందస్వరూపుడని తెలియు చున్నది.

**ఓం ఉద్వయంతమ సస్పరిస్వః పశ్యంత ఉత్తరం । దేవం దేవత్రా సూర్యమగన్మ జ్యోతి రుత్త మమ్ ॥** -యజు 33-54

వైదిక సంధ్య ఉపస్థాన మంత్రములలో ఈ ప్రథమ మంత్రము ఈశ్వర-జీవాత్మ మరియు ప్రకృతి ఈ మూడింటి అంతరము లను చాలా సుందరముగా వర్ణించబడినది. మంత్రములో మూడు శబ్దములున్నవి. 1) సత్, 2) ఉత్తరం, 3) ఉత్తమం అనగా ప్రకృతి సత్-జీవాత్మ-ఉత్తరం-మరియు పరమాత్మ ఉత్తమమ్‌గా శ్రేష్టత కలిగి యున్నవి. ప్రకృతి (Good) జీవాత్మ (Better) పరమాత్మ (Best).

ఔను ప్రకృతి కూడా శ్రేష్టమైనది. ఇది చెడ్డది నికృష్టమైనది కాదు విడువదగినది కాదు. కొందరు అనుకొనుచున్నట్లు ఈ ప్రకృతి మాయులేక మోసము కాదు. ప్రకృతి మాతవంటిది.

దీనిని ఈ విధముగా నిందించుట సరియైనది కాదు. పరమేశ్వరుడు ప్రకృతి పరమాణువులతో అత్యంత మనోహరమైన సృష్టిని రచించి జీవాత్మలకు అన్నాది ఆహార పదార్థ ములతో తృప్తి కలిగించు చున్నాడు. జీవాత్మ ప్రకృతి కన్న శ్రేష్టమైనదే కాని జీవాత్మ ప్రకృతి ద్వారానే పరమాత్మను పొందగలదు. అన్య మార్గము మరేదియు లేదు. పరమాత్మ జీవాత్మ కన్న అత్యంత శ్రేష్టమైనది. పరమేశ్వరునిలో ఆనంద గుణము విశేషముగా నున్నది. జీవాత్మలో ఆనందము తక్కువగా నున్నది. కావున జీవాత్మ పరమాత్మను ఆశ్రయించి అతనిలోని ఆనందమును అనుభవించుటకు నిరంతరము ప్రయత్నించవలెను. జీవాత్మకు ఆనందము మరియు శాంతి అవసరము. ఈ గుణములు ఈశ్వరుని యందే ఉన్నవి.

మిత్రులారా ! మాతలారా ! ఈశ్వరుడు ఎచ్చటో ఒకచోట విశేషస్థాన మందు కలడని భావించు కొనుచున్నారు. కొందరు నాల్గవ ఆకాశముపైన, మరికొందరు ఏడవ ఆకాశ ముపైన మరికొందరు క్షీరసాగరమందు శయనించుచున్నాడని చెప్పుచున్నారు, కొందరు నిరాకారుడు-న్యాయకారియైన ఆ పరమేశ్వరునికి వివిధ రూపములను కల్పించి నానా విధ రూపములలో చిత్ర విచిత్రముగా మూర్తు లను తయారు చేసి, వస్త్రములతో అలంక రించి, బంగారు కిరీటములను, వజ్ర వైఢూర్య ఆభరణములను ధరింప జేసి ఆరాధన సమారాధన భోగ ప్రసాదములతో ఒక సజీవ మానవునికి వలె తినిపించి త్రాగించుటకు ప్రయత్నము చేయుచున్నారు. అచేతన విగ్రహము నకు ముందు చేతులు జోడించి వివిధ కోరిక లను తీర్చుమని ప్రార్థించుచున్నారు. అంతే కాదు మా కోరికలు నెరవేర్చినచో మీకు బహు మతులు ఇవ్వగలమని ఆశ చూపించుచు న్నారు. ఆహా ! బుద్ధి జీవులకు ఎంతటి అజ్ఞా నము ఆవరించినది !

ఈశ్వరుడు సచ్చిదానంద స్వరూపుడు, నిరాకారుడు, సర్వశక్తిమంతుడు, దయాళువు, అజన్మ, నిర్వికారుడు, అనాది, అనుపమ సర్వాధారుడు, అమరుడు, అభయుడు, నిత్యుడు, పవిత్రుడు మరియు సృష్టికర్త ఈశ్వ రుడు ఒక్కడే-జీవాత్మలు అనేకములు ఈశ్వ రుడు సర్వజ్ఞుడు, జీవాత్మ అల్పజ్ఞుడు. ఈశ్వ రుడు విభుడు, జీవాత్మ అను. ఈ విధముగా ఈశ్వర జీవాత్మలలో నర-నారాయణ భేద మున్నది.

ఓ నా ఆత్మ స్వరూపులారా ! నీవు నీ ఆత్మ

గౌరవాన్ని తెలుసుకో ! పరమాత్ముడు నీ బంధువు "సనోబంధుర్జనితా" మరియు నీ సఖుడు "సయూజా సఖాయపి" ఘనిష్ఠ మిత్రుడు నీవు ఈ సఖుని ఆదర్శముగా యెంచుకొని ప్రకృతి ఫలములను కర్మానుసారము అనుభవింపుము, కాని వాటి యందు ఆసక్తి-మమకారము పెంచుకొనవద్దు. "త్యక్తైన భుంజీథా" అతని వలన ప్రదత్తమైన భోగములను త్యాగపూర్వకముగా అనుభవించు. "సంయమఃఖలు జీవనం" సంయమమే జీవనము మరియు అది జీవన కళ.

జీవాత్మ ఒక యాత్రికుడు. అతని యాత్ర యొక్క లక్ష్యము ఆనందస్రోత శాంతిధామ పరమాత్ముని ప్రాప్తి. కాని ఈ యాత్ర కొరకు సాధనములు కావలెనుగదా ! ఈ శరీరము ఈ ఇంద్రియములు, ఈ ధనము, ఈ వైభవము, ఈ సంపూర్ణ ప్రకృతి, ప్రకృతి జన్య పదార్థములన్నియు జీవాత్మ యాత్రకు సాధనములు కఠోపనిషత్ ఋషి ఈ విధముగా చెప్పెను.

**ఆత్మానం రథినంబిద్ధి శరీరం రథమేవతు ।**
**బుద్ధింతుసారథిం బుద్ధిమనః ప్రగ్రహమే వచం ॥**
**ఇంద్రియాని హయనాహు ర్విషయాంస్తుషే గోచరాన్ । ఆత్మేంద్రియ మనోయుక్తం భోక్తేత్యా హుర్మనీషిణః ॥**

ఈ శరీరము ఇంద్రియములు బుద్ధి-మనస్సు ఇవన్నియు సాధనములు రథీకుడైన ఆత్మ ప్రియతమ ప్రభువును చేరుట లక్ష్యమైయున్నది. మన ఈ శరీరము దైవదత్తమైన నావ-నౌక ఈ భవసాగరమును దాటి భగవంతుని వొడిలో చేరుటకు దివ్యసాధనము. అదే విధముగ మన పరివారము, మన సమాజము- మన రాష్ట్రము ప్రభువుకు ప్రియమైన ఈ సంపూర్ణ విశ్వబ్రహ్మాండము మన యాత్ర లక్ష్యము చేరుటకు అత్యధిక సాధనులు. ఈ యాత్రలో విభిన్నములైన మజిలీలున్నవి. విశ్రాంతి స్థలములున్నవి. యాత్రికుడైన జీవాత్మకు నూతన శక్తిని ప్రధానము చేయు ఈ సంసారిక కర్తవ్య కర్మలు జీవాత్మకు బంధనములు రాకూడదు, ఇవి బంధనములు ఎప్పుడు కాగలవనగా, యెప్పుడైతె జీవుడు తన సాధనములనే సాధ్యమనే భావన కలిగి యుండునో అప్పుడు అవి బంధనములు అగును. నదిని దాటి వొడ్డునకు చేరుటకు నావ సాధనము, కాని మనము నావ యొక్క అందమునకు లోబడి అందులో కూర్చొని దానియందు ఆసక్తి పెంచుకొనినచో ఆ నావ మనలను నది దాటించ లేదు. అప్పుడు ఆ నావయే మన పురోగమనమునకు నిబంధనము కాగలదు. మనము లక్ష్యము చేరుకొనలేము. ఈ దోషము ప్రపంచ పదార్థములదికాదు, ఈ పదార్థములు మన ఉపయోగము కొరకు లభించినవి. సాధన రూపములో ఉపయోగించు కొనుటకు ఇవి లభించినవి. వాటిని మనము ఉపయోగించు కొనవలెను. కాని ఇచ్చట మనము వేదమాత యొక్క సందేశమును మరువవద్దు.

"త్యక్తైన భుంజీథా" త్యాగపూర్వకముగా అనుభవించవలెను. నావ మనకు లభించినది ఉపయోగించుకొని విడిచి పెట్టుట కొరకు అనగా ప్రపంచ పదార్థములను అనుభవించు, కాని దానియందు లగ్నమై అదే సాధ్యముగా భావించకూడదు. దానిని పరిమిత సీమలో అనుభవించి త్యాగ భావముతో విసర్జించవలె ఈ త్యాగము మరియు భోగముల సమన్వయమే జీవనము యొక్క జీవించె కళ. మన భోగమే యోగరూపాము కావలెను, యజ్ఞమయము కావలెను. ఈ తత్త్వ జ్ఞానమును మనకు వేదమాతయే తెలుపుచున్నది. వేద మాత తన అమృత పుత్రుడైన మానవునకు జీవన కళను నేర్పుచు ఉపదేశించినది. "మాగృధః కస్యసిద్దనం" ఓ నా ప్రియమైన పుత్రా ! నీవు లోభివి కావద్దు, సంయమును విడువవద్దు, ఎవరి అధికారమును బలవంత ముగా లాగు కొనవద్దు. మరొకమాట బాగా గుర్తుంచుకొనుము, నీ వద్ద ఏదైదె ఉన్నదో "విద్యా-బలము-ఐశ్వర్యము" ఇవన్నియు నీవి కావు. "కస్యసిద్దనం" ఇవి యన్నియు సుఖ స్వరూపుడైన పరమేశ్వరునివి. కావున అతని వస్తువులను, అతని చరణముల యందు అర్పించుచు ఒక విధమైన అలౌకిక ఆనంద మును అనుభవింపుము. "ఇదన్నమమ" ఇది నాది కాదు, ఇది నా ప్రభువుది, ఇటువంటి భావనయే యజ్ఞమయ భావన "అయం యజ్ఞో విశ్వస్య నాభిః" ఈ యజ్ఞ భావనయే విశ్వ చక్రము యొక్క నాభి, ఈ యజ్ఞమయ జీవనమే జీవన కళా రహస్యము. ఈ యజ్ఞ జీవనమును మన నిజ జీవితములో ప్రతిష్ఠించు కొనవలెను. జీవన కళను మనము మన పరివారిక, సామాజిక, రాష్ట్రీయ మరియు విశ్వ జీవనములో ఉపయోగించు కొనవలెను. దాని వలన శ్రేష్ఠ ప్రకృతి సాధ ములు శ్రేష్ఠతర జీవాత్మకు గౌరవమును ప్రసాదించును.

**...पृ. ६ का शेष.**

जाने पर थोड़ा अनुमान कर सका कि सम्भवतः दूसरे स्थानों में भी गिरफ्तारियां हुई होंगी । गिरफ्तारियों के समाचार सुनकर शहर के सभी मित्र भयभीत हो गए । किसी से इतना भी न हो सका कि जेल में हम लोगों के पास समाचार भेजने का प्रवन्ध कर देता ।

**जेलः** जेल पहुंचते ही खुफिया पुलिस वालों ने प्रवन्ध कराया कि हम सब एक दूसरे से अगल रखे जाएं किन्तु फिर भी एक दूसरे से बातचीत हो जाती थी । १६ दिसम्बर १९२७ के दिन श्री राजेन्द्रनाथ लाहिडी को गोण्डा जेल में फांसी दी गई है और १९ दिसम्बर १९२७ को रामप्रसाद विस्मिल, अशफाकउल्ला खां और रोशन सिंह ठाकूर को फांसी दी गई ।

श्री रामप्रसाद विस्मिल ने फांसी से पहले अंतिम संदेश इस देश वासियों के नाम और विशेषकर युवकों के नाम दिया । वह कहते है जव तक उन्हें कर्त्तव्य-अकर्त्तव्य का ज्ञान न हो जाए तब तक वे भूलकर भी किसी प्रकार के क्रांतिकारी षड़यन्त्रों में भाग न लें । यदि देश सेवा की इच्छा हो तो खुले आंदोलनों द्वारा यथाशक्ति कार्य करें, अन्यथा उनका बलिदान उपयोगी न रहेगा । दूसरे प्रकार से अधिक देश सेवा हो सकती है और ज्यादा उपयोगि सिद्ध होगी । परिस्थिति अनुकूल न होने से ऐसे आंदोलनों में परिश्रम प्रायः व्यर्थ जाता है । जिनकी भलाई के लिए करो, वहीं बुरे-बुरे नाम धरते है और अंत में मन ही मन कुढ-कुढ कर प्राण त्यागने पढ़ते हैं ।

देश वासियों से यहीं अंतिम विनय है कि जो कुछ करें सब मिलकर करें और सव देश की भलाई के लिए करें । इसी से सबका भला होगा ।

**मरते ''बिस्मिल' 'रोशन' 'लहरी'**
**'अशफ़ाक' अत्याचार से ।**
**होंगे पैदा सैकड़ों इनके रुधिर की धार से ॥**

-रामप्रसाद विस्मिल

# ముత్యువు యొక్క వాస్తవిక స్వరూపము

-దేవరకొండ దత్తాత్రేయ

వాయురనిల మమృత యథేదం భస్మాం తం శరీరం । ఓం క్రతో స్మర క్లిబె స్మర కృతం స్మర ॥

-యజుర్వేదం 40-15

దేవీ దేవతలారా ! ఈ వైదిక "శాంతి కథ" క్రమములో మృత్యువు యొక్క వాస్తవిక స్వరూపముపై విచారించుటకు మనము పవిత్రమైన యజుర్వేద మండలి నలుబదవ అధ్యాయములోని 15వ మంత్రము ప్రథమ చరణముపై ముఖ్యముగా విచారించుచున్నాము. అమృతమయి వేదమాత విధముగ ఉపదేశించుచున్నది. ఈ జీవనము రెండు పదార్థముల యొక్క సంయోగ పరిణామము. ఇందులో ఒకటి (వాయు) శక్తి. శాలీ వత్మ. ఇది "అనిలం" అపార్థివ, అభౌతికం "అమృతం" అమరమైన శాశ్వితమైనదైయున్నది. (అధ) మరియు రెండవది (ఇదం శరీరం) ఈ శరీరము (భస్మాంతం). దీనికి అంతము భస్మమగుట. బూడిద యగుట. అయితే మరణ ధర్మ శరీరము మరియు అమరమైన ఆత్మ-వీని సంయోగ మునకు నామము జీవనము లేక జన్మ. ఈ రెండింటి వియోగమునకు పేరు మృత్యువు లేక మరణము. వేదసందేశమును మనము మరికొంత విస్తారముగా విచారించు కొందాము.

భద్ర పురుషులారా ! మాతలారా ! మనుష్యుడు ప్రపంచ పదార్థముల యెడ అనురక్తుడై మమకారముతో, అవి దూరమైనపుడు దుఃఖము పొందును. ఈ మమకార వశమునకు పేరు "నికృష్ట స్వార్థము". ఈ స్వార్థ నికృష్టి వ్యక్తి యొక్క ధనము-సంపద, బంధు పరివారము మృత్యువువలన దూరమగుచున్నది. ఈ విధముగా పోగొట్టుకున్న పదార్థములను తిరిగి పొందుటకు వృధా యత్నించును, దుఃఖించును. ఈ విషయము పితా పుత్రుల సంబంధమునకు గల వాస్తవిక జ్ఞానము కలుగుట వలన స్పష్టముగా తెలియును. పితా, పుత్రులు- బంధువుల యొక్క వాస్తవిక సంబంధమేమి ? ఈ విషయము తెలియుట కొరకు మొదట సంబంధము యొక్క సత్తాను గురించి తెలిసికొనవలసి యుండును. ఏమి ? ఈ పితాపుత్రుల యొక్క సంబంధము ఈ రెండు జీవాత్మలలో ఉన్నదా ? సమాధానము లేదని వచ్చును. ఎందుకనగా పితా పుత్రుల యొక్క సంబంధమునకు ఆయువు యొక్క భేదము అనివార్యమగును. ఎందుకనగా, ఆత్మలన్నియు ఏక సదృశ నిత్యమైనవి. వీనికి ఆదిగానీ, అంతము గానీ లేదు. ఈ ఆత్మలు ఆయుభేద ముతో సంబంధము కలిగి పితా పుత్రాదుల వలె సంబంధ బాంధవ్యము కలిగి లేవు. ఇకపోతే; ఇవి పరస్పర శరీరములతో సంబంధము కలిగియున్నవా ? లేవు. అటువంటి సంబంధము కూడా ఏమీ లేదు. ఎందుకనగా మరణించిన తర్వాత కూడ శరీరము మగిలి ఉంటున్నది. కాని ఆ మృత శరీరమును తన పితా పుత్రులని భావించుకొని దానిని ఇంటిలో ఉంచుకొనరు. శరీరము నుండి జీవాత్మ వెళ్లిపోయిన తర్వాత, శరీరము "శవము"గా గుర్తింపు పొందుచున్నది. అప్పుడు ఈ శవరూప శరీరమును దహనము చేయుటకు ప్రయత్నము జరుగుచున్నది. ఒకవేళ ఈ శరీ రమే పితా పుత్రులగు యెడల దానిని దహనము చేయుట పాపకార్యమగును. కాని, ఇచ్చట ఆ సంబంధము లేకుండ దహనము చేయుట పుణ్యకార్యముగా భావింపబడుచున్నది. కావున రెండు ఆత్మలకు గానీ రెండు శరీరములకు గానీ, పితా పుత్రాదుల యొక్క సంబంధ బాంధవ్యము ఏమి లేదని స్పష్టమగుచున్నది. ఇది కేవలము ఆత్మ మరియు శరీరముల యొక్క కలయిక వలన కలిగిన సంబంధము. ఈ కలయిక వలన కలిగినది పితా పుత్రాదుల సంబంధము. ఇది మృత్యువుతో విడిపోయినప్పుడు పితా పుత్రాదుల సంబంధము విడిపోవును.

ఒక గృహస్తుని ఇంటిలో ఒక శిశువు జన్మించినది. ఈ జన్మించుటకు అర్థము ఏమి ? శరీరము మరియు ఆత్మయొక్క సంయోగము. ఈ సంయుక్త ద్రవ్యమునకు పేరు జన్మిం చుట. ఈ జన్మించుటతో శిశువునకు లౌకిక పితా పుత్రాది బంధువుల సంబంధము విడి పోవుచున్నది. ఈ విధముగా మృత్యువు వలన శరీరము మరియు ఆత్మ యొక్క కలయిక విడిపోవుచున్నది. ఇది అనివార్య పరిణామము. కావున దుఃఖించుట అవివేకము.

మరణించిన వారి పరివారము ఆలోచించి తెలిసికొనవలసిన దేమనగా, "కస్య సిద్ధనం". ఒక వస్తువు ఈశ్వరునిదై యుండెను. దానిని అతడు యెప్పుడైనా తీసికొని వెళ్లును. ఈ విధముగా అతని వస్తువులను అతడు తీసికొని వెళ్లగలడు. ఈ విధముగా అతని వస్తువులను అతడు తీసికొని వెళ్లుట వలన దుఃఖమెందు లకు ? చివరగా మృత్యువంటె ఏమిటి ?

ఈ విషయములో అనేక విధమైన మాటలు, అనేక సాంప్రదాయకులలో ప్రచలితమై యున్నవి. కానిజీవనము మరియు మృత్యువు యొక్క వాస్తవిక రూపము ఏమనగా, అనేక నాడీ మండలములతో నిర్మింపబడిన ఈ శరీరము మరియు జీవాత్మ సంయోగమునకు పేరు "జన్మము". దాని వియోగమునకు పేరు "మృత్యువు". ఇచ్చట మృత్యువు విషయములో మరికొంత విశ్లేషణ అవసరమై యున్నది. మొదట మృత్యువు దుఃఖ ప్రదముకాదు. అది సుఖప్రదము. మృత్యువు ఏ విధముగా సుఖప్రదము ? ఈ సిద్ధాంతము కొని పరిణామములకు సంకేతమగుచున్నది. అదేమనగా మృత్యువు "దివా, రాత్రుల" సదృ శ్యమని చెప్పబడుచున్నది.

ఏ విధముగానైతే దినము మరియు రాత్రి, పని మరియు విశ్రాంతి కొరకు ఉన్నదో, అదే విధముగా, జీవనరూప దినము మరియు మృత్యురూప రాత్రి విశ్రాంతిగా పనిచేయుచున్నది. ఈ పని బాల్యావస్థ నుండి ప్రారంభమై యౌవనావస్థలో ఉన్నత శిఖరమునకు వెళ్లును. తర్వాత వృద్ధావస్థ, జీవనము యొక్క అంతిమవేళ యగును. మనుష్యుడు దినమంతా పనిచేసి సాయంత్రము వరకు అలసి పోవును. ఇంకా యెక్కువ పనిచేయుటకు యోగ్యత. కలిగి యుండదు. రాత్రివేళ

విశ్రాంతి పొంది తెల్లవారి ప్రాతఃకాలమందు క్రొత్త ఉత్సాహము, కొత్త సామర్థ్యము, కొత్త స్ఫూర్తితో నిదురలేచును. అదేవిధముగా మనుష్యుడు జీవనము యొక్క అంతిమవేళ వృద్ధావస్థలో పనిచేయుటకు అయోగ్యుడగును. బుద్ధి పనిచేయదు. జ్ఞాపకశక్తి క్షీణించును. శరీరము నందలి ఇంద్రియము లన్నియు నిర్వీర్యమై పని చేయుటకు నిరాకరిం చును. జీవనము దుఃఖమయమగును. దయామయుడైన పరమేశ్వ రుడు ఈ దుఃఖ మయ జీవనమును తొలగించి మృత్యురూప విశ్రాంతిని కలుగజేయును. ఈ విధముగ మృత్యురూప రాత్రిలో జీవుడు విశ్రాంతి పొంది జీవనరూప ప్రాతఃకాల మందు నూతన ఉత్సాహము పొందును. తాత్పర్యమేమనగా, మృత్యురూప రాత్రి యొక్క విశ్రాంతి వృద్ధావస్థలోని అకర్మణ్యతను తొల గించి ఈ అపూర్వ-కర్మణ్యతలోనికి మార్చి వేసినది. ఈ పరిణామము వలన మనకు తెలియబడుచున్నదేమనగా, మృత్యువు దుఃఖ ప్రథము కాదు. అందుకు భిన్నముగా విశ్రాంతి మరియు సుఖాన్ని, నూతనశక్తిని ఇచ్చుచున్నదని గ్రహించవలెను. భగవాన్ శ్రీకృష్ణుడు భగవద్గీతలో ఈ విషయమునే ప్రస్తావించెను.

**"వాసాంసి జీర్ణాని యథా విహాయ, నవాని గృహ్ణాతిన రోపరాణీ। తథా శరీరాణి విహాయ జీర్ణాన్యయాని సంయాతి నవాని దేహీ ॥**

ఏ విధముగానైతే మనుష్యుడు జీర్ణమైన చినిగిపోయిన వస్త్రములను విడిచి క్రొత్త వస్త్రములను గ్రహించుచున్నాడో, అదే విధముగా, ఆత్మ జీర్ణమైన శరీరమును విడిచి క్రొత్త శరీరమును గ్రహించుచున్నది.

భళా! ఎవరుకూడ చూచి విని యుండరు. పాత వస్త్రములను విడిచి క్రొత్త వస్త్రములను ధరించుటకు ఎవరికైనా, దుఃఖము, క్లేశము కలుగగలదా ? అందుకు భిన్నముగ మనము చూచుచున్నాము, వినుచున్నాము. కొత్త వస్త్రములు ధరించుటకు అందరు సంతోషించగలరు. అయితే ఇచ్చట ఆత్మకు శక్తిహీనమైన శరీరమును విడిచి కొత్త శరీరమును పొందుటకు కష్టము, దుఃఖము, క్లేషము ఎందుకు కలుగుచున్నది ? వాస్తవముగా అట్లు కలుగుటకు ముఖ్య కారణము అజ్ఞానము. ఈ పరిణామ సిద్ధాంతము వలన తెలియబడుచున్నదేమనగా, మృత్యువు దుఃఖప్రదము కాదు. సరికదా సుఖప్రద పరిణామమని గ్రహించుట ఉచితము.

దేవ దేవతలారా ! భద్రపురుషులారా ! మరణించు వ్యక్తి ఈ (కాయము) శరీరము మృత్యువుచే లాగివేయబడుచున్నదని అజ్ఞాన వశీభూతుడై, దుఃఖమును క్లేశమును అనుభవించుచున్నాడు. దానికి బదులుగా ఒక నూతన సుందరమైన శరీరము లభించుచున్నదని గ్రహించలేకపోవుచున్నాడు. అదే విధముగా అతని అపశిష్ట పరివార బంధుజనుల దుఃఖమునకు కారణము అజ్ఞానమే !

మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ తన అమర గ్రంథము "గీతాంజలి"లోని ఒక గీతములో ఈ విధముగా ప్రస్తావించిరి. కరుణామయి మాత తన శిశువునకు అమృతమయ పాలను తన రామ పక్ష స్థన్యము నుండి ఇచ్చుచు, అనివార్య కారణముచే బాలుని ఆ స్థన్యము నుండి తొలగించును. అప్పుడు అబోధ అజ్ఞాన బాలకుడు ఏడుపునకు లంఘిం చును. కాని మాత ఉత్తర క్షణములోనే బాలునకు తన కుడి స్థన్యమును అందించి వానిని శాంతపరచును. అదే విధముగా వాత్స ల్యమయి విశ్వధాత్రి మాత ఈ కార్యమునే చేయుచున్నది. మనము కూడ బాలకునివలె ఒక జీవనరూప స్థన్యము నుండి వేరు చేయ బడినపుడు ఏడ్చుచు పెడబొబ్బలు పెట్టుదుము. అజ్ఞాన బాలకునకు తెలియదు, ఈ స్థన్య మును కరుణామయి మాత ఎందుకు మార్చి నదో ! కాని మాతకు తెలుసు ఈ స్థన్యము లోని పాలు నిండుకున్నవని. బాలునకు పాలు ఇవ్వకూడదను ఉద్దేశము ఆ తల్లికి ఎంత మాత్రము లేదు. అమృతమయ సమృద్ధమైన పాల భండాగారము తన రెండవ స్థన్యములో నిక్షిప్తమైయున్నది. అది అందించుట కొరకే మొదటి స్థన్యము నుండి బాలుని విడిపించుట అనివార్యమగుచున్నది.

ఇచ్చట మీరు నన్ను ప్రశ్నింపవచ్చును; మీరు చెప్పే ఉపదేశములు చాలా బాగానే ఉన్నవి. అనుసరనీయములే కావచ్చును. కాని మేము క్రియాత్మక ప్రపంచమును చూచినపుడు ఈ మాట సంపూర్ణముగా, విపరీతముగ గోచరింప బడుచున్నది. ఒక కుష్టురోగి జైలులో బందీగానున్నాడు. స్వేచ్ఛ లేదు. అచ్చట అతనికి ఏ విధమైన సుఖము లేదు. జీవనము క్లేశము మరియు దుఃఖభరితమై యున్నది. అతడు మరణించినట్లయితే, అతని నుండి ఈ శారీరిక కష్టములన్నీ తొలగిపోగలవు. అందుకొరకు అతనితో ఎవరైనా "ఈ కష్టములన్నీ తొలగిపోవుటకు నీవు మరణించవలెనని అనుకొనుచున్నావా ?" యని ప్రశ్నించిన, అతడు ఆ మరణవార్త విని భయకంపితుడగును. అనగా మృత్యువు అతనిని భయకంపితుని చేయుచున్నది. ఇది సత్యమే కదా !

సజ్జనులారా ! ఈ మాట విచారణీయముగనే యున్నది. ఇది సత్యమే ! క్రియాత్మక సంసారములో మృత్యువు దుఃఖప్రథముగా గోచరింపబడుచున్నది. కాని ఇచ్చట మనము విచారించవలసిన విషయమొకటున్నది. చూడండి ! మృత్యు సమయములో కలుగు దుఃఖమునకు కారణము మృత్యు భయము. ఇచ్చట మీకు ఒక విచారణీయ విషయము ప్రస్తుతింపబడుచున్నది. ఈ విషయముపై గతములో కూడా కొంత విచారింపబడినది.

ప్రపంచమందలి ప్రతి పదార్థము సృష్టికర్తయైన ఈశ్వరునిదైయున్నది. పదార్థములన్నియు మనుష్యులకు ఉపయోగార్థమివ్వబడినవి. మనుష్యుడు, ఈ ప్రపంచ పదార్థములన్నింటికి ప్రయోగకర్తయే కాని స్వామి కాదు. ఈ విషయము ఇంతకు పూర్వమే శాస్త్రీయ ముగా నిరూపింపబడినది. మనుష్యుడు తన స్వార్థబుద్ధితో ప్రపంచ పదార్థముల యెడ, మమకారము, రాగము, అనురక్తి పెంచుకొని ఈపదార్థములన్నియు "నావి" "వీటన్నిటికి నేను స్వామిని" యని ఎప్పటి నుండి అనుకొనుచున్నాడో, అప్పటి నుండి అతనికి కష్టములు-దుఃఖములు కలుగుచున్నవి. ఇవి ఎందుకు కలుగువలెనని ప్రశ్నింపవచ్చు. అయితే మీరు ఇచ్చట ఒక విషయము గుర్తుంచు కొనవలసియున్నది. ప్రపంచములో మనుష్యుడు తాను కూడబెట్టుకొనిన పదార్థ ములను మృత్యువు వారి నుండి బలవంత ముగ విడదీయుచున్నది. మృత్యువు యొక్క క్రియాత్మక రూపమిదియే. ఈ విషయము మరికొంత స్పష్టమగుటకు ఒక ఉదాహరణ ఇవ్వబడుచున్నది.

జయచంద్రుడనబడే ఒక గృహస్థుడు ఉండేవాడు. అతడు ఆ గ్రామములోని పెద్ద భూస్వామి. ధనవంతుడు. అతనికి భార్య పుత్రులు కూడా ఉండిరి. ఈ విధముగా అతడు ధన-ధాన్య కుటుంబ పరివార సంప దలతో సుఖముగా

నుండెను. కొంతకాలము తర్వాత వయోవృద్ధుడై అవసాన కాలము సమీపించి మృత్యుశయ్యపై పడియుండెను. అతడు ఈ ప్రపంచము నుండి వెళ్లిపోవుటకు సిద్ధముగా నున్నాడు. ఇప్పుడు చెవ్పండి; జయం చంద్రుడు తాను వెళ్లిపోవుచున్నప్పుడు తన వెంట ఏమేమి తీసికొని వెళ్లగలడు ? జయ చంద్రుడు తనవెఌట ఈ ప్రపంచ పదార్థాము లను దేనిని తీసికొని వెళ్లదని మీ సమాధా నము. అయితే అతడు తన జీవిత కాలములో చేసిన పుణ్య-పాపముల క్రియా కలాపముల సంచితమును మాత్రమే తనవెంట తీసికొని వెళ్లగలడని పెద్దలు తమ అభిప్రాయ ములను చెప్పిరి. జయచంద్రుడు తాను సంపాదించిన సంపత్తిని స్వయముగా స్వేచ్ఛగా ఇచ్చుట వదలి వెళ్లుచున్నాడా ? లేక ఇంకేదైనా బలమైన కారణమున్నదా ? యెవరైనా తాను నంపా దించుకొనిన నంవత్తిని స్వేచ్ఛగా వదిలిపెట్టి వెళ్లలేరు. అందుకు బలమైన కారణమేదైనా ఉండవచ్చును. ఆ బలమైన కారణమే మృత్యు వు. అదది తప్ప ఇచ్చుట మరొక కారణము ఏదియు ప్రతీత మగుటలేదు. తాత్పర్యమేమ నగా మానవులు తమ జీవిత కాలములో సంపాదించుకొనిన వస్తువులను, ధనసంపత్తి న్తటిని మృత్యువు వారి నుండి బలవంత ముగా విడిపించి వేయుచున్నది. మృత్యువు యొుక్క న్వరూవమిదియే ! మృత్యుశయ్యపై పడియున్న జయచంద్రుడు తాను నంపాదిం చిన ధన నంవత్తినంతయు ప్రయోగాత్మకము గానే తనకు లభించినదే సత్యమును గ్రహిం చినట్లయితే, అతనికి ఎలాంటి దుఃఖము, క్లేశము కలుగదు. కాని ఇది యంతయు నాదే యని భ్రమ, మమత, ఆశ కలిగినపుడు మృత్యువు అతని నుండి ఆ సంపత్తిని బలవం తముగా విడిపించును. అట్లు బలవంతముగా విడిపోవుచున్నప్పుడు మానసిక క్షోభ, క్లేశము, దుఃఖము కలుగును.

చూడండి ! ఒక ఉపాధ్యాయుడు తన తరగతి గదిలోనికి వెళ్లి, అచ్చటి పుస్తకములను బ్లాక్‌బోర్డును, చాక్‌పీసులను, పెన్ను, పెన్సి ల్లను స్వేచ్ఛగా అవసరానుగుణ్యముగా ఉవ యోగించుకొనును. అతని పనివేళ ముగిసిన వెంటనే గంట మ్రోగును. ఉపాధ్యాయుడు తను ఉపయోగించుకొనిన వస్తువులన్నింటిని అచ్చటనే వదలి సంతోషముగా తరగతి గదిలో నుండి బయటకు వచ్చును. అతనికి తెలుసు-తాను ఉపయోగించుకొనిన వస్తు వులు తనవి కావని. అవి ఉపయోగార్థమే తనకు ఇవ్వబడినవని. వాటిపై మమత, ఆశ లేకుండా సంతోషముగా బయటికి వచ్చును.

ఈ విధముగ స్పష్టమగుచున్నదేమనగా మృత్యువు స్వయమేవ దుఃఖ ప్రదము కాదు. కాని మనుష్యుడు ప్రపంచ పదార్థముల యందు మమకారము పెంచుకొని నమయ మందు దుఃఖమును అనుభవించుచున్నాడు. ఈ విషయము మరికొంత స్పష్టముగ తెలిసి కొనుట కొరకు మరొక ఉదాహరణ గమనిం చండి !

ఒక ప్రదర్శన శాలలో రకరకముల చూపు అద్దములు ప్రదర్శింప బడుచున్నవి. అందులో ఒకటి తన ముఖమును చూచుకొని నవ్వుకొనే విధముగా వికృత రూపము దర్శించబడుచు న్నది. దానిలో తన నిజస్వరూపమునకు భిన్న మైన వికృత రూపమును చూచి మనము నవ్వుకొందుము. కొన్ని మంచి అద్దములలో ముఖము వికృతముగా దర్శింపబడినది. అది అద్దము యొుక్క దోషమే కాని తన ముఖములో దోషమేమీ లేదను విషయము నీకు స్పష్ట ముగా తెలిసియే యుండును. అదే విధముగ మృత్యువును మనము మమతా, మరియు నికృష్ట స్వార్థబుద్ధి అద్దములో నుండి చూచిన పుదు దాని ప్రతిబింబము మనకు భయం కరముగా మరియు భయము గొలుపు విధ ముగా గోచరమగుచుండును. అనగా దోషము మృత్యువు యందు లేదు. అది తన స్వార్థ మమతాబుద్ధి యందున్నది.

మరొక ఉదాహరణ గమనించండి;

ఈ సత్సంగములో ఉపస్థితులైన సజ్జను లలో రామదత్తు నామము గల ఒక వ్యక్తిని స్తసంగ కార్యనిర్వహణ అధికారి ఒక ముఖ్య మైన కార్యార్థము అతనిని బయటికి వంపెను రామదత్తునకు ఇచ్చటి నుండి వెళ్లుటకు ఇష్టము లేకున్నను, అధికారి ఆదేశముతో బాధపడుచు బయటకు వెళ్లిపోయెను.

ఇప్పుడు మీరు చెప్పండి; రామదత్తుని అభీ ష్టమునకు విరుద్ధముగా, బలవంతముగా అత నిని సత్సంగము నుండి బయటకు పంపుట వలన అతనికి దుఃఖము కలిగినది. ఇది సత్యమే కదా ! మీరు మరొకమాట ఆలో చించి చెప్పండి; రామదత్తుదు తనకు తాను ఇన ఇష్టానుసారము యెవరి బలవంతము లేకుండా సత్సంగము నుండి వెళ్లిపోయిన యెడల అతనికి దుఃఖము కలుగ గలదా ? కలుగనేరదని తెలియుచున్నది

సజ్జనులారా ! ఇప్పుడు మనము విచారిం చవలసిన ముఖ్య విషయ మేమనగా, రామ దత్తుడు రెండు పరిస్థితులలో సత్సంగము నుండి బయటికి వెళ్లవలసియే యున్నది. కాని అతడు స్వయముగా తనకు తాను తన ఇష్టాను సారము తస్సంగము నుండి బయటికి వెళ్లి నచో అతనికి దుఃఖము కలుగదు. అందుకు విరుద్ధముగా మరొకరు బలవంతముగా సత్సం గము నుండి వంపి వేసినవుడు అతనికి దుఃఖము కలుగును. అదే విధముగ మనుష్యు నకు మృత్యు సమయములో కలుగు దుఃఖ మునకు కారణము మృత్యువు కాదు. అతడు స్వయముగ ప్రపంచమును విడిచిపెట్టుటకు ఇష్టపడకుండుట కారణమగుచున్నది. ఈ ప్రపంచమును విడిచి పెట్టకుండ ఉండే కోరిక మనుష్యులలో ఎట్లు ఉత్పన్న మగుచున్నది ? దీనికి కారణము ప్రపంచ పదార్థముల యెడ మిక్కిలి మమకారము. ఈ మమకారము అజ్ఞా నము వలన కలుగుచ్నుది. ఈ ప్రపంచము నందలి భూమి, ధనము, సంపత్తి, పుత్ర పౌత్రాదులెల్లరు తనవారు. వారి కొరకు నేను ఇంకా బ్రతికి ఉండవలెననే భావన దృఢముగ కలిగియున్న కారణము చేత అతనికి మృత్యు సమయములో ప్రపంచమును విడిచి పెట్టకూ డదను కోరిక బలముగా ఉత్పన్నమగుచున్నది. ఇది యెంతటి విచిత్రమైన అజ్ఞానము ! ఏ వస్తువు తనది కాదో, ఏదికేవలము ప్రయోగా ర్థము కొరకే లభించినదో, దానిని తనదని భావించుకొనుట అజ్ఞానము. ఈ శరీరము మరియు దీనికి సంబంధించిన భౌతిక పదా ర్థములు నావని తలచుకొనుచున్నాము. మన లోని ఆత్మరూప-అవినాశి ఆత్మతో మనకు పరిచయమే లేకుండా పోయినది. భస్మము కాగల ఈ పార్థివశరీరము, మట్టితో తయారైన ఈ భౌతిక కాయముతో మనకు మిథ్యామో హము కలుగుచున్నది. కాని (అనిల) అపా ర్థివ (అమృత) అవినాశి (వాయు) ఆత్మతో మనకు ప్రేమ లేదు. యెోగీశ్వరుడైన శ్రీకృష్ణ భగవానుడు, కురుక్షేత్ర రణభూమిలో సంకట సమయమున అర్జునిని అజ్ఞానమును దూర మొనర్చుకొరకు ఈ విధముగ ఉపదేశించెను.

న జాయతె మ్రియతే వా కదా చిన్నాయం
భూత్వా భవితావాన భూయః అజో నిత్య
శ్శాశ్వతోఽ యం పురాణోనహన్యతె హన్య మానె
శరిరె ॥ -భగవద్గీత 2-20

హే ! అర్జునా ! ఈ ఆత్మ జన్మించదు, మరణించదు. ఇది ఒకప్పుడు లేకుండా పోదు. లేకుండా లేదు. ఈ ఆత్మ అజ-నిత్య-శాశ్విత మరియు సనాతనైనది. ఈ భౌతిక శరీరమును మాత్రమే మృత్యువు హరించును. (ఆత్మతో విముక్తమగును) "మత్యు" సంజ్ఞ పొందును. ఏ విధముగానైతే శరీరమందు బాల్యావస్థ, యౌవనావస్థ, వృద్ధావస్థ, క్రమముగా ప్రాప్తిం చుచున్నవో, అదే విధముగ మృత్యువు తర్వాత ఆత్మకు రెండవ శరీరము ప్రాప్తించును. జ్ఞాన పురుషులు మృత్యువు వలన కలుగు శరీర పరివర్తనకు భయపడరు. హే అర్జునా !

"అంతవన్త ఇమేదేహా నిత్యస్యోక్తశ్శరీరిణః"
-భగవద్గీత 2-18

ఈ నిత్య ఆత్మ యొుక్క "శరీరము" నశించును. కాని ఈ "ఆత్మ" నశించదు. మర ణించదు. మరణింపబడదు.

"నైనం చిన్దన్నిత శస్త్రాణి నైనం దమతి పావకః । న చైనం క్లేదయాన్త్యాపోన శోషయతి మారుతః ॥
-భగవద్గీత 2-23

ఆత్మను శస్త్రములు ఖండింపలేవు, అగ్ని కాల్చలేదు. జలము నానబెట్టలేదు, వాయువు శుష్కింపజేయలేదు.

ఈ విధముగ స్పష్టమగుచున్నదేమనగా మనము శరీరము కాదు. మృత్యువు శరీరము నకు కలుగుతుంది. ఆత్మకు కాదు.

ఋషి దయానందుడు సత్యము మరియు నిత్యమైన శివుని అన్వేషణలో మృత్యువు యొుక్క రహస్యమును తెలుసుకొనుట కొరకు ఇంటి నుండి వెడలెను. ఉత్తర భారతదేశములోని హిమాలయ పర్వ ప్రాంతమందలి సమస్త సాధు సంతులను దర్శించి, చివరగా స్వామీ దండీ విరజానంద సరస్వతి మథుర గారి వద్ద వేదవిద్యా జ్ఞానతత్వ ప్రకాశము గ్రహించెను. గురువు గారి ఆజ్ఞతో, వేద విరుద్ధ మత సాంప్రదాయ కురీతులను ఖండించుచు వలు చోట్ల శాస్త్రార్థములను చేసెను. అతని అమర గ్రంథము సత్యార్థ ప్రకాశము. అయితే అతనికి విరుద్ధముగా కొన్ని మత సాంప్రదాయ శక్తులు కుట్రపన్ని అతనికి 18 మారులు విశమిచ్చి చంపుటకు ప్రయత్నించిరి. వారి చివరి ప్రయో గము వలన అతని శరీరము అస్వస్థమై మృత్యువును ఆహ్వానించినది. ఈ అంతిమ వేళలో కూడా అతడు చిరువనవ్వుతో ఈశ్వర సంకల్పమును ఆహ్వానించెను. విష ప్రభావ ముతో శరీరము ఛిద్రమై విషము గ్రక్కుచుం డెను. అట్టి స్థితిలో కూడా అతడు శారీరిక బాధను లెక్క చేయలేదు.

"హే దయామయ ప్రభూ ఈశ్వరా ! నీ సంకల్పము నెరవేరు గాక ! నీ లీల మంచిదే" యని ఈశ్వరుని ప్రార్థించుచు తన పార్థివ శరీరమును స్వేచ్ఛగ మృత్యువునకర్పించెను. దయానందుడు మృత్యువునకు భయపడలేదు. మరణము శరీరమునకు కలుగుతుంది. ఆత్మకు కాదను తత్వజ్ఞానము తెలిసిన వాడు కావున అతడు నిర్భయముగ నవ్వుచు తన పార్థివ శరీరమును మృత్యువునకర్పించెను. ఆత్మ ప్రభు ఆజ్ఞతో మరొక చోటికి వెళ్లును.

సజ్జనులారా ! నేటి సత్సంగములో మనము వేదమాత సందేశము**"వాయు తనిల మమృతం మథే దరి భస్మాంతం శరీరం"** అను మంత్రముపై విశేషముగా విచారించుకొని నాము. శరీరము మరియు ఆత్మ యొుక్క సంయోగమే జీవనము. ఇందు శరీరము మరణ ధర్మము గలది. క్షణభంగురము మరియు అనిత్యమైనది. కాని ఆత్మ అజ రము-అమరము-అభౌతికము మరియు శాశ్విత సత్తా కలిగినది. ఇచ్చట మనము ఒక ముఖ్యమైన విషయమును గుర్తుంచుకొనవలసి యున్నది. శరీరము చివరగా భస్మము కాగలదు. ఇది మరణ ధర్మమైనది. అంత మాత్రమున ఇది త్యాజ్యము కాదు. విడువదగి నది, నిరర్థకమైనది ఎంత మాత్రము కాదు. ఎందుకనగా ఇది ఆత్మ యొుక్క దివ్యరథము. జీవనయాన దైవీనౌక, ఇది ప్రియమైన పరమాత్మను దర్శింపజేయు మందిరము. దీని ఆధారము మరియు సాధనములతో జీవాత్మ (క్లిబెన్మర) తన ఆత్మశక్తితో (కృతం స్మర) ఆత్మ నిరీక్షణ పూరకముగా అనాసక్త భావముతో నిరంతరము సత్కర్మ (యజ్ఞకర్మ) సాధనలతో ఈ చరమ సాధ్య "ఓమ్" ప్రభువును పొంద గలదు. ఈ విధముగా జీవాత్మ ధన్యము, సఫలము మరియు కీర్తిదాయకమగుచు అమరత్వము పొంది మృత్యుంజయీ కాగ లదు. ఇది యంతయు ఎట్లు సంభవమ గునో ముందు కథాక్రమములో మంత్ర ప్రకాశ ములో విచారించి తెలుసు కొనగలము.

## आर्य समाज गुंजोटी



के कार्यकर्ताओं को संबोधित करने के बाद सभा प्रधान श्री विट्ठल राव जी का सम्मान करते हुए साथ में पं. प्रियदत्त शास्त्री, अंतरंग सदस्य श्री मल्लिकार्जुन व श्री श्रीनिवास जी

आचार्य सुभाष जी द्वारा स्थापित गुरुकुल एडशी का दर्शन कर यज्ञ के बाद वहां के कार्यकर्त्ताओं से बातकर वहां की समस्याओं का समाधान करते हुए सभा प्रधान विट्ठल राव आर्य







यज्ञ और बैठक में श्री सदाविजय जी आर्य, श्री आर्य मुनिजी अध्यक्ष गुरुकुल एडशी, श्री वेदात्म वेश जी, श्री सम्यक् क्रांतिवेश जी, श्रीकांत रंजनकर जी, श्री सुभाष निंबाळकर आदि ने भाग लिया । गुरुकुल की देखरेख हेतु अध्यक्ष आर्य मुनिजी ने चार सदस्यीय समिति कि घोषणा की । इनमें श्री वेदात्म वेश जी, श्री सम्यक् क्रांतिवेश जी, श्रीकांत रंजनकर जी, श्री सुभाष निंबाळकर हैं ।

Date of Publication 2nd and 17th of every Month, Date of Posting 3rd and 18th of every Month
आर्य जीवन 03-12-2021 Registered-Reg. No. HD/783/2021-23 RNI No. 52990/93

# ఆర్య జీవన్

హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక
Editor : Sri Vithal Rao Arya, M.Sc., L.L.B., Sahityaratna.
Arya Pratinidhi Sabha A.P.-Telangana, Sultan Bazar, Hyderabad-500095.
Phone : 040-24753827, 24756983, Narendra Bhavan : 040 24760030
Annual Subscription Rs. 250/- సంపాదకులు : విఠల్ రావు ఆర్య, ప్రధాన సభ

To,

## ఇందూర్ (ఓం గుట్ట)లో మహర్షి దయానంద యోగాశ్రమ ప్రారంభోత్సవ సందర్భమున ఆర్య ప్రతినిధి సభ అధ్యక్షులైన విఠల్ రావు ఆర్య గారికి సన్మానం చేస్తున్న నిర్వాహకులు ఆర్ష కవి పండిత్ ప్రణవ్ కుమార్ గారు, బచ్చు రాజ్‌ప్రకాష్ ఆర్య గారు ఆర్య సమాజ అధ్యక్షులు మంత్రివర్యులు మరియు తదితరులు






వేద సూక్తమనే గ్రంథమును ఆవిష్కరిస్తున్న సభాధ్యక్షులు విఠల్ రావు ఆర్య గారు



ప్రారంభోత్సవ సందర్భమున తీసిన ఊరేగింపులో పాల్గొన్న సభాధ్యక్షులు & ఆర్య సమాజ్ నాయకులు

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR.
*Editor :* Sri Vithal Rao Arya E-mail : acharyavithal@gmail.com, Mobile : 09849560691.

సంపాదకులు : శ్రీ విఠల్ రావు ఆర్య, ప్రధాన సభ, ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్ బజార్, హైదరాబాద్-95. Ph : 040-24753827, E-mail : acharyavithal@gmail.com
संपादक : श्री विट्ठल राव आर्य, प्रधान सभा ने सभा की ओर से आकृति प्रिन्टर्स, चिक्कड़पल्ली में मुद्रित करवा कर प्रकाशित किया ।
प्रकाशक : आर्य प्रतिनिधि सभा, आं.प्र.- तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद-500 095. Narendra Bhavan Ph : 040 24760030